క్లుప్తంగా

పోలీస్ స్టేషన్ పరిశీలన



రికార్డులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ సైదులు

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారం పోలీస్ స్టేషన్ మంగళవారం మెదక్ డీఎస్పీ సైదులు సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని నేర రికార్డులను తనిఖీ చేశారు. నేరాల నివారణకు ప్రత్యేక భద్రత చర్యలు తీసుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్‌కు సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇక్కడి పోలీసుల పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

యువత క్రీడల్లో రాణించాలి



కిట్లు అందిస్తున్న ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని గంగారం గ్రామ ఉపసర్పంచ్ సుధీర్‌రెడ్డి అన్నారు. చిలప్‌చెడ్ మండలంలోని గంగారం గ్రామ యువకులకు ఆయన మంగళవారం వాలీబాల్ కిట్‌లను అందజేశారు. గ్రామ యువకులు పాల్గొన్నారు.

బీటీ రోడ్డు పనుల పరిశీలన

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని శీలాంపల్లి గేటు నుంచి కౌడిపల్లి మండలంలోని అంతారం గేటు వరకు సుమారు 9 కిలోమీటర్ల మేర జరుగుతున్న బీటీరోడ్డు పనులను మంగళవారం పీఆర్ఏఈ మధుబాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారుగా రోడ్డు పనులు పూర్తయ్యాయన్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులకు రూ.6.7 కోట్ల పీఎంజీఎస్‌వై నిధులు మంజూరు అయ్యాయన్నారు.

డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలి

కౌడిపల్లి(నర్సాపూర్): యంత్రాలతో వరి కోత కోసేటప్పుడు డ్రైవర్లు జాగ్రత్తలు వహించాలని ఏఓ స్వప్న తెలిపారు. మంగళవారం మండలంలోని తునికివద్ద గల రైతువేదికలో హార్వెస్టర్ డ్రైవర్లకు యంత్రాల నిర్వాహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ.. యంత్రాలతో వరికోత కోసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలన్నారు. వరిధాన్యం కింద పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు రాజశేఖర్‌గౌడ్, దివ్య శ్రీ, సృజన, ఆత్మ ఏటీఎం నరేందర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేట(మెదక్): ఈ నెల 14 నుంచి 20 వరకు జరిగే అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా పేటలో మంగళవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. స్థానిక డాన్‌బాస్కో స్కూల్‌లో అగ్నిమాపక అధికారి శ్రీశైలం ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు త్వరలో బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది స్వామి, రాజేందర్, సాయికిరణ్, సుభాష్ తదితరులున్నారు.

సంతాపం

మెదక్ మున్సిపాలిటీ: మండలంలోని ర్యాలమడుగు గ్రామం పీఏసీఎస్ చైర్మన్ చిలుముల హన్మంతరెడ్డి తండ్రి సీడీసీ మాజీ చైర్మన్ చిలుముల సిద్ధిరామిరెడ్డి మంగళవారం గుండెపోటుతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఓ ప్రకటనలో తన సంతాపాన్ని తెలియజేశారు.

పండ్ల పంపిణీ

కౌడిపల్లి(నర్సాపూర్): మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీజేపీ నాయకులు స్థానిక సీహెచ్‌సీలో రోగులకు మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు రాకేష్, నాయకులు తదితరులున్నారు.

'కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ. 500లకే గ్యాస్'

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500 లకే గ్యాస్ అందిస్తామని దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అనంతసాగర్ గ్రామంలో ఆత్మగౌరవ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ వాడలో ఇంటింటికీ తిరిగి ఆయన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు స్టాలిన్, నవీన్, శ్రీనివాస్, ఎల్లయ్య, బాలయ్య, పాల్గొన్నారు.

పూలే అడుగుజాడల్లో నడవాలి



నర్సాపూర్: పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ తదితరులు

నర్సాపూర్: మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి పురస్కరించుకొని మంగళవారం నర్సాపూర్‌లోని పలు కార్యాలయాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాల వద్ద నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిప్ చైర్మన్ మురళీయాదవ్ కౌన్సిలర్లు, నాయకులతో కలసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయలంలో ఎంపీపీ జ్యోతి, పలువురు నాయకులు, బీఎస్పీ కార్యాలయంలో జిల్లా ఇన్‌చార్జ్ మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శాంతికుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు కుతాడి నర్సింలు తదితరులు పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన పూలే జయంతి వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కౌన్సిలర్లు భీమరి కిశోర్‌కుమార్, వంజరి జయరాజు, మామిళ్ళ ఆంజనేయులు, కోఆప్షన్ సభ్యులు ఒమర్, గంగాధర్ నాయకులు రాగి అశోక్, కాసపురం మధు, గూడూరి అరవింద్, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్‌సాగర్, మున్సిపల్ అధికారులు అర్షద్, రమేశ్, శ్రీపాల్ రెడ్డి, చందు, మహేశ్, మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలో నిర్వహించిన వేడుకల్లో తహసీల్దార్ చంద్రశేఖర్ రావు, డిప్యూటీ తహసీల్దార్ కిషోర్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలో నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమంలో నిజాంపేట జెడ్పీటీసీ విజయ్ కుమార్, చల్మెడ సర్పంచ్ నరసింహ రెడ్డి, నార్లాపూర్ ఎంపీటీసీ రాజిరెడ్డి, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, నిజాంపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పోచయ్య, కల్వకుంట్ల సొసైటీ వైస్ చైర్మన్ రాజేష్ పాల్గొన్నారు.

మెదక్ రూరల్: హవేలిఘనాపూర్ మండలంలోని శమ్నాపూర్‌లో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మల్లేశం, నాయకులు భీమేష్, బీరప్ప, మహిపాల్, శివరాజ్, శీను, రాము తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): మండలంలో టేక్మాల్‌లో నిర్వహించిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకల్లో ఎంపీపీ స్వప్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ భారతి, టీచర్ బుజ్జమ్మ, చల్లపల్లి సర్పంచ్ గోపాల్, ఆదర్శ యువజన సంఘం అధ్యక్షుడు రమేశ్, యువకులు లక్ష్మణ్, శివకుమార్, మొగులయ్య తదితరులు ఉన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటలో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గణేశ్‌రవికుమార్ బీజేపీ నాయకులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, తహసీల్దార్ లక్ష్మణ బాబు నివాళులర్పించారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్ ఎంపీడీఓ కార్యాలయంలో పూలే జయంతి వేడుకల్లో ఎంపీపీ వినోదరెడ్డి, ఎంపీడీఓ శశిప్రభ, ఎంపీఓ కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణంలోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు మల్లికార్జున్‌గౌడ్, ప్రిన్సిపాల్ శోభాదేవి, తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో పూలే జయంతి వేడుకలను ఆయా గ్రామాల్లో నిర్వహించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని తునికివద్ద గల ఎంజేపీ బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివప్రసాద్, పీడీ రాజన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): పేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీఓ రఫీఖ్ ఉన్నీసా, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మురళిపంతులు, సర్పంచ్ సత్యనారాయణ, ఎంపీటీసీలు, బీజేపీ మండలాధ్యక్షుడు విశల్, ఆయా సంఘాల నాయకులు తదితరులున్నారు.



మెదక్ మున్సిపాలిటీ: మెదక్ మున్సిపల్ కార్యాలయంలో ..



రామాయపేట(మెదక్): పట్టణంలో



తూప్రాన్: పట్టణంలో..

పన్నులు కట్టని పరిశ్రమలకు నోటీసులు



నోటీసు అందిస్తున్న దృశ్యం

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో పన్నులు కట్టని పరిశ్రమల వాళ్లకు నోటీసులను అందించినట్లు ఎంపీఓ లక్ష్మీనర్సయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని పలు పరిశ్రమల వాళ్లు ఈ ఏడు 2022 – 23 సంవత్సర పన్నులు కట్టలేని వారికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. వీరి వెంట కార్యదర్శి సత్యనారాయణ తదితరులున్నారు.

ముగిసిన 'పది' పరీక్షలు

మెదక్ కలెక్టరేట్: పదో తరగతి పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. మంగళవారం సాంఘిక శాస్త్రం పరీక్ష ప్రశాంతంగా జరిగింది. డీఈఓ రాధాకిషన్ శివ్వంపేట, కౌడిపల్లి మండలాల్లోని ఐదు సెంటర్లను పరిశీలించారు. మెదక్ ఆర్డీఓ సాయిరాం హవేళీఘణాపూర్ కేంద్రాన్ని సందర్శించారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ జిల్లాలోని 23 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మొత్తం 10,700 మంది రెగ్యులర్ విద్యార్థులతో పాటు 1 ప్రైవేట్ విద్యార్థి పరీక్ష రాయాల్సి ఉంది. కాగా 25 మంది పరీక్షకు గైర్హాజర్ అయినట్లు డీఈఓ రాధాకిషన్ తెలిపారు.

పెద్దమ్మ జాతరకు ఆహ్వానం

చేగుంట(తూప్రాన్): ముదిరాజ్ యూత్ జాతీయ అధ్యక్షుడు కాసాని వీరేశ్‌కు పెద్దమ్మ జాతరకు రావాలని రెడ్డిపల్లితో పాటు ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్‌లు బాలచందర్, నాగభూషణం ఆయనకు ఆహ్వాన పత్రికను అందించారు.

ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితం

రేగోడ్(మెదక్): ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం సురక్షితంగా ఉంటుందని నారాయణఖేడ్ ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్ మల్లేశయ్య అన్నారు. మండల కేంద్రం రేగోడ్‌లో మంగళవారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఖేడ్ నుంచి రేగోడ్, పెద్దశంకరంపేట మీదుగా మెదక్‌కు బస్సు నడపాలని స్థానికులు డిపో మేనేజర్‌ను కోరారు. స్థానికంగా ఉన్న ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణం ఆవరణలోని ఖాళీ స్థలాల్లో దుకాణాలకు స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం 94410 71134, 73828 30800 నంబర్లకు సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం



తాగునీటి యంత్రాన్ని ప్రారంభిస్తున్న ఆర్టీసీ డీఎం సురేఖ, లయన్స్ ప్రతినిధులు

తూప్రాన్: ఆర్టీసీ ప్రయాణికుల దహార్తిని తీర్చేందుకు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో చల్లని తాగునీటి యంత్రాన్ని గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ డిపో మేనేజర్ సురేఖ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండు వేసవిలో ఆర్టీసీ ప్రయాణికులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు తాగునీటి యంత్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందుకు స్థానిక లయన్స్ క్లబ్ సహకారంతో నిత్యం ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ ప్రతినిధి డాక్టర్ ప్రదీప్‌సింహా ప్రజల దహార్తిని తీర్చేందుకు ప్రతి రోజు నీటి సరఫరా చేసేందుకు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు జానకిరాం, పల్లేర్ల రవీందర్‌గుప్తా, ఆర్టీసీ కంట్రోలర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఫైలేరియా నివారణకు చర్యలు

రామాయంపేట(మెదక్): మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో ఫైలేరియా వ్యాధి గ్రస్తులకు మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ.. గ్రామంలో 20 మంది వరకు ఫైలేరియా వ్యాధిగ్రస్తులు ఉన్నారన్నారు. ఒక రకం దోమకాటుతో ఈ వ్యాధి సంక్రమిస్తుందని, వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. అనంతరం సర్పంచ్ నర్సాగౌడ్, ఎంపీటీసీ భాగ్యమ్మ, డాక్టర్ హరిప్రియ వ్యాధిగ్రస్తులకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కుమారస్వామి, విజయేందర్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని నందిగామ గ్రామంలో ఫైలేరియా నివారణకు చర్యల్లో భాగంగా వ్యాధిగ్రస్తులకు మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరిప్రియ ఆధ్వర్యంలో కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కుమారస్వామి, విజయేందర్, గ్రామ సెక్రెటరీ ఆరిఫ్ హుస్సేన్, హెచ్ ఈఓ చారి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



కిట్లు అందిస్తున్న దృశ్యం

ఆరోగ్య సూత్రాలు పాటించాలి



గుండె సమస్యలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మెదక్ మున్సిపాలిటీ: గుండె సంరక్షణ స్టాంట్ వేయించున్న ప్రతీ ఒక్కరూ 3 నెలకోసారి కచ్చితంగా పరీక్షలు చేయించుకొని మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ కార్డియాలజిస్ట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ప్రకాష్ అజ్మీరా అన్నారు. మంగళవారం పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్‌లో మల్లారెడ్డి నారాయణ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్స్ సౌజన్యంతో కార్డియాక్ ఓపీడీ సందేహాలు నివృత్తి కోసం పేషెంట్ వారి కుటుంబ సభ్యులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక వైద్య నిపుణుడిగా, రోగి సంపూర్ణ సంరక్షణకు బాధ్యత వహించడం మా బాధ్యత అన్నారు. గుండె సంబంధిత సమస్యలను సరైన జాగ్రత్తలతో, రోగులు ఆరోగ్యంగా జీవితాలను కొనసాగించగలరని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ సీఓఓ మహేంద్రపాల్, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ పెంటగౌడ్, ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఆస్పత్రి సిబ్బంది నరేందర్, మధు కార్డియాక్ పేషెంట్, తదితరులు పాల్గొన్నారు.

దంత పరీక్షలు

నర్సాపూర్‌రూరల్: మండలంలోని రుస్తుంపేట ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ప్రపంచ నోటి ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం పద్మజా ఆధ్వర్యంలో ఎంఏఆర్ డెంటల్ కళాశాల పీడోడాంటిక్స్, ప్రీవెంటివ్ డెంటిస్ట్ వైద్యులు విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డెంటల్ క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యులు శ్రీధర్, నసీమూన్, ప్రవంతి, స్నేహిక తదితరులు పాల్గొన్నారు.



దంత పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఏ సమస్యలున్నా పరిష్కరిస్తా

ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి



మహిళలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: వార్డుల్లో ఏ సమస్యలున్నా పరిష్కరిస్తానని, వార్డు అభివృద్ధికి రూ.10లక్షల నిధులు కేటాస్తున్నట్లు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం పట్టణంలోని గాంధీ నగర్‌లోని పలు బస్తీల్లో పర్యటించి అభివృద్ధి పనులకు రూ.10 లక్షల నిధులు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన పలు బస్తీల్లో ఏఎంసీ చైర్మన్ జగపతితో కలిసి పర్యటించారు. బస్తీ వాసులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జగపతి, బస్తీల నాయకులు, పార్టీ నాయకుడు ప్రశాంత్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీకాంత్, శ్రీనునాయక్, యామిరెడ్డి, గోపాల్‌రావు, యువ నాయకులు ఉన్నారు.

వేతనాలు రావడం లేదని నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

మనోహరాబాద్(తూప్రాన్): వేతనాల కోసం గ్రామ పంచాయతీ కార్మికులు గ్రామ పంచాయతీ వద్ద నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం మండలంలోని కూచారం గ్రామ పంచాయతీ వద్ద గ్రామ పంచాయతీ కార్మికులు తమకు వేతనాలు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి తమకు వేతనాలను ఇప్పించాలని కోరారు.

తైబజార్ వేలం మూడోసారి వాయిదా

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలోని కాళ్లకల్ గ్రామ పంచాయతీ పరిధిలో అధికారుల ఆదేశాల మేరకు తైబజార్ వేలం పాటను నిర్వహించగా, రెండు సార్లు వేలం పాట సరైన ధర రాకపోవడంతో వాయిదా పడింది. మంగళవారం ఎంపీఓ లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో మూడో సారి వేలంపాటను నిర్వహించారు. వేలం పాటలో నలుగురు పాల్గొనగా.. రూ. 9,15,000 వేలు వరకు మాత్రమే వేలం రావడంతో కనీస ధర రానందుకు వేలం పాటను మళ్లీ వాయిదా వేశారు. దీంతో మూడు సార్లు వేలం పాట వాయిదా పడంతో ఈ విషయంపై కలెక్టర్‌కు నివేదికలు పంపించనున్నట్లు ఎంపీఓ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశ్, మండల ఇన్‌చార్జ్ ఉప సర్పంచ్ తుమ్మల రాజు, కార్యదర్శి శంకర్‌గౌడ్, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అకాడమీని ప్రారంభించండి

మెదక్ కలెక్టరేట్: జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియం(సాయ్)నందు అథ్లెటిక్ అకాడమీని ప్రారంభించాలని మెదక్ సిటిజన్ ఫోరం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండల్ రెడ్డి, భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బంది రానీయొద్దు

వెల్దుర్తి(తూప్రాన్): రబీలో ధాన్యం కొనుగోళ్లలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులు, రైస్‌మిల్లర్స్‌ను జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ ఆదేశించారు. ఈ మేరకు మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం రెవెన్యూ అధికారులు రైస్ మిల్లర్స్, వ్యవసాయ అధికారులు, హార్వెస్టర్ నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నాణ్యతా ప్రమాణాలకు లోబడి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరతో కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అవసరమున్న సౌకర్యాలను కొనుగోలు కేంద్రాల వద్ద సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ నాగవర్ధన్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, ఏఓ రాజశేఖర్, పీఏసీఎస్ సీఈఓ సిద్ధయ్య, ఏఈఓలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్

రంజాన్ కానుకలు అందజేత



రామాయంపేట(మెదక్): రంజాన్ కానుకలు అందిస్తున్న దేవేందర్‌రెడ్డి



పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో..

రామాయంపేట(మెదక్): రామాయంపేటలో బీఆర్ఎస్ నాయకులు మంగళవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మజీద్‌లో ఏర్పాటు చేసిన ఈ విందులో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ ముస్లింలకు రంజాన్ తోఫా కానుకలు అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ చంద్రం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో ముస్లిం మహిళలకు రంజాన్ పండగ కానుకగా చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సొసైటీ చైర్మన్ బాపురెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, లక్ష్మీనర్సింలు, పట్టణ అధ్యక్షుడు నాగరాజు, వెంకటేశం, మైనుద్దీన్, యూత్ అధ్యక్షుడు రాజు, అబ్దుల్ పాషా, ముస్తఫా, తిరుమలగౌడ్, రామాగౌడ్, వెంకటస్వామి, నాయిని మహేశ్, తాడేం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేటలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ రైతు సంఘం అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ నాయక్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీకాంతప్ప, ఖలీం, ఎంపీటీసీలు శ్రీనివాస్, రమేశ్, నిరలాక్షప్ప, ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



పెద్దశంకరంపేట(మెదక్): బూర్గుపల్లిలో శిబిరాన్ని పరిశీలిస్తున్న దృశ్యం



నర్సాపూర్ రూరల్: నత్నాయపల్లిలో..

నర్సాపూర్ రూరల్: మండలంలోని నత్నాయపల్లిలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీఓ వైద్య శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సాయమ్మ సత్యనారాయణ, డాక్టర్ వెంకటేశం ప్రారంభించారు.

మనోహరాబాద్(తూప్రాన్): కంటి వెలుగును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని ఇంటింటికీ తిరిగి సర్పంచ్ మల్లేశ్ ప్రచారం చేశారు. మంగళవారం మండలంలోని కాళ్ళకల్‌లో కంటివెలుగు శిబిరం కోసం ఏఎన్ఎంలతో కలిసి ఇంటింటికీ తిరిగి కంటి వెలుగు పథకం గూర్చి వివరించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వరలక్ష్మి, ఇన్‌చార్జ్ ఉప సర్పంచ్ రాజుయాదవ్, వార్డు సభ్యుడు శ్రీశైలం, నాయకులు, ఆశలు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ అనీలా అన్నారు. మంగళవారం మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో పేట ఎంపీపీ శ్రీనివాస్, సర్పంచ్ సరితతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్యులు వికాస్, క్యాంపు మెడికల్ ఆఫీసర్ శ్రీహర్ష, పంచాయతీ కార్యదర్శి పాషా, సిబ్బంది సంపూర్ణ, స్వప్న, వెంకటేశం, నాగమణి, సంధ్య, రేణుక, చండీబాయి, అరుణ తదితరులున్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని అంసాన్‌పల్లిలో గ్రామంలో మంగళవారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రాములు, వేమారెడ్డి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): కంటివెలుగు కార్యక్రమం మండలంలోని ఎల్లంపల్లిలో సర్పంచ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఇందులో వైద్యురాలు అర్చన, నోడల్ అధికారి సుగుణాకర్, ఆప్తోమెట్రిస్ట్ సుమలత, డీఈఓ పాల్, ఏఎన్ఎంలు అనసూజ, మంగ, ఆశవర్కర్‌లు ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్ తండాలో మంగళవారం కంటివెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ ధరావత్ జంకుబాయి ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ విజయ, గ్రామ కార్యదర్శి ప్రవంతి, వార్డు సభ్యులు రామ్‌చందర్, శంకర్, మున్నా, జామీ, వైద్య సిబ్బంది నిర్మల, శిరీష తదితరులున్నారు.